



# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

## మహబూబ్‌నగర్

ఆదివారం | అక్టోబర్ 29,2023 | www.navatelangana.com


## రైతుల వరి పంటలకు నీరు విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్
- ఆత్మకూరు మండల తాసిల్దార్ రెవెన్యూ కార్యాలయం నందు రెవెన్యూ ఇన్‌సెక్టర్ జయమ్మకి వినతి

వివరాలు 8లో...



## వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థిని మార్చండి

- కాంగ్రెస్ ను బతికించాలంటే మార్పు తప్పదు
- సర్వేల్లో చిన్నారెడ్డికే ముందంజ ఉంటే...
- డబ్బులు వేసుకుని మరీ గెలిపిస్తాం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శంకర్ ప్రసాద్, సతీష్ యాదవు

వివరాలు సీఎస్‌లో పేజీల్లో...



# బీసీలకు మొండి చెయ్యి

- బీసీలకు ఏది రాజకీయ అవకాశం
- జనాభాలో సగం అవకాశాల్లో అధమం
- అభ్యర్థుల ఎంపికలో బీసీలకు అన్యాయం
- అధికార పార్టీ నుంచి ఇద్దరికీ కాంగ్రెస్ నుండి ఇద్దరికీ అవకాశం
- బీజేపీ నుంచి ఒకరికి అవకాశం



జనాభాలో సగానికి మించి ఉన్న బీసీ సామాజిక వర్గాల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష కనబరుస్తున్నాయి. జనాభాకు తగినట్లుగా వీరికి సంక్షేమ పథకాలే కాదు రాజకీయ అవకాశాలు కూడా కల్పించడం లేదు. 2023 లో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో అధికార పార్టీ బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సగం జనాభా ఉన్న బీసీలకు రెండేసి సీట్లను కేటాయించాలి. బీసీలను సంక్షేమ పథకాల విషయంలోనే కాదు రాజకీయ అవకాశాలలో సైతం అన్యాయానికి గురిచేస్తున్నారు. రాజకీయ పార్టీలు బీసీలకు న్యాయంగా వారి జనాభా లెక్కల ఆధారంగా స్థానిక శాసనసభ ఎన్నికల్లో అవకాశాలు కల్పించకపోవడం పట్ల పలువురు ప్రజాస్వామిక వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా జిల్లాలు ఏర్పడిన తర్వాత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. 45 లక్షల జనాభా ఉంది. 35 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. 12 నియోజకవర్గాలలో అచ్చంపేట అలంపూర్ నియోజకవర్గాలను ఎస్సీలకు రిజర్వ్ చేశారు. మిగతా పది నియోజకవర్గాలను జనరల్ కేటగిరీ కింద పెట్టారు. అయితే శాసనసభ ఎన్నికలలో బీసీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. సీట్ల కేటాయింపులలో రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మిగతా 2 లో...

## మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- ఘనంగా వాల్మీకి జయంతి

నవతెలంగాణ- వనపర్తి

మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ని నాగవరం వద్ద వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై వాల్మీకి సంఘం నాయకులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ పోషణ కోసం వేట గాడుగా ఉన్న వాల్మీకి దొంగగా మారి దారి దోపిడీలు చేశారని, ఆ తర్వాత నారద మహా ముని దివ్యోపదేశంతో కొన్ని సంవత్సరాలుగా ధ్యానంలో ఉన్నారన్నారు. ఆ తర్వాత రామాయణ కావ్యాన్ని రచించారని చెప్పారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరు అని నిరూపించింది వాల్మీకి మహ ర్షి అని మంత్రి నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. వాల్మీకి మహర్షి జీవితం మానవులకు ఆదర్శప్రాయమని, ఆయన జీవితాన్ని ముందు తరాలకు తెలియజేయాలని మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. కృషి ఉంటే మనుషులు మహర్షులవుతారని, వాల్మీకి మహర్షి చరిత్ర ఇందుకు నిలువెత్తు నిదర్శనమని మంత్రి నిరంజన్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ , రీజనల్ అథారిటీ జిల్లా సభ్యులు ఆవుల రమేష్ , పరంజ్యోతి, శివ, వాల్మీకి సంఘం నాయకులు రవి కుమార్ నాయుడు, సునీల్ వాల్మీకి, మధులత తదితరులు



## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్


నవతెలంగాణ- హన్వాడ

మండలంలోని అన్ని గ్రామాలలో బి ఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని రామన్నపల్లి వేపూరు లింగన్న పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఎన్నికల ప్రచారంలో బతుకమ్మలు కాడెద్దుల తో మంత్రికి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు గత పాలకులు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు బి ఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు మండలంలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందని అన్నారు ఆసరా పింఛన్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతు బీమా రైతు బంధు పథకాలతో పేద ప్రజలను ఆదుకుంటున్నామని అన్నారు గ్రామాలలో ఎక్కడ చూసినా సిసి రోడ్లు ఉన్నాయని అన్నారు ఈసారి ఎన్నికల్లో ప్రతిపక్ష నాయకులు వచ్చి నెల రోజులపాటు మాట్లాడతారని అన్నారు తర్వాత వాళ్ళ ఫోన్లు స్విచ్ ఆఫ్ అవుతాయని అన్నారు మేము అర్ధరాత్రి ఫోన్ చేసినా ఏ ఆపద వచ్చినా రాత్రి పగలు తేడా లేకుండా మీ వెంటే మేముంటామని అన్నారు అలాంటి వారిపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ రమణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ గౌడ్ మండల నాయకులు పాల్గొన్నారు



నవతెలంగాణ

# బీసీలకు మొండి చెయ్యి



(మొదటి పేజీ తరువాయి)

నూతనంగా జిల్లాలు ఏర్పడిన తర్వాత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. 45 లక్షల జనాభా ఉంది. 35 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. 12 నియోజకవర్గాలలో అచ్చంపేట అలంపూర్ నియోజక వర్గాలను ఎస్సీలకు రిజర్వ్ చేశారు. మిగతా పది నియోజకవర్గాలను జనరల్ కేటగిరీ కింద పెట్టారు. అయితే శాసనసభ ఎన్నికలలో బీసీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. సీట్ల కేటాయింపులలో రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించడం లేదనే విమర్శలు వస్తున్నా యన్నారు. ముఖ్యంగా బీసీలను ఆర్థిక సామాజికంగా రాజకీయంగా ఉన్నత వర్గాలు అణిచివేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అత్యధిక జనాభా గలిగిన బీసీలను అధికార బీఆర్ఎస్ ప్రతిపక్ష కాంగ్రెసుకు పూర్తిగా విస్మరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కల్వకుర్తి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా జయపాల్ యాదవ్ కు అవకాశం కల్పించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుండి శ్రీనివాస్ గౌడ్ ను బరిలోకి దింపుతున్నారు. ఈ రెండు తప్పిస్తే మిగతా 10 నియోజకవర్గాలను ఉన్నత కుటుంబాలకే అప్పచెప్పారు. బి ఆర్ ఎస్ నుండి జడ్చర్ల లక్ష్మారెడ్డి దేవరకద్ర ఆల వెంకటేశ్వర్ రెడ్డి వనపర్తి నిరంజన్ రెడ్డి ,గద్వాల బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ,నారాయణ పేట రాజేందర్ రెడ్డి,నాగర్ కర్నూల్ మర్రి జనార్దన్ రెడ్డి కొల్లాపూర్ బీరం హర్షవర్ధన్ రెడ్డి మక్తల్ చిట్టెం రామ్మోహన్ రెడ్డిలకు కేటాయించారు. రెండు నియోజకవర్గాలు ఎస్సీలకు రెండు బీసీలకు తప్ప మిగతా అన్ని నియోజకవర్గాలు అగ్రవర్ణాలయిన రెడ్డి సామాజిక వర్గానికి టికెట్లు కేటాయించారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సైతం రెడ్డి సామాజిక వర్గానికి పెద్ద పీట వేసింది. ప్రధానంగా గద్వాల నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మ క్తల్ నియోజకవర్గం నుండి వాకిటి శ్రీహరి లకు టికెట్లను కేటాయించారు. కల్వకుర్తి నుండి కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్చర్ల అనిరుధ్ రెడ్డి ,మహబూబ్నగర్ శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర గవినొల్ల మధుసూదన్ రెడ్డి, వనపర్తి చిన్నారెడ్డి, నారాయణపేట చిట్టెం రెడ్డి ,నాగర్ కర్నూల్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి కొల్లాపూర్ నియోజక అభ్యర్థిగా వెలమ సామాజిక వర్గానికి చెందిన జూపల్లి కృష్ణారావు అవకాశం కల్పించారు.

### అన్నింట్లోనూ అధమమే...

బీసీలకు ప్రతి అవకాశములోనూ వివక్షకాబరుస్తున్నారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాల విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా బీసీలలో అత్యంత వెనుకబడిన చాకలి మంగలి వడ్రంగి కుమ్మరి ముదిరాజ్ వంటి కులవృత్తుల వారికి సంక్షేమ పథకాలు అందక ఆర్థికంగా బలహీనంగా ఉన్నారు.రాజకీయంగా ఆర్థికంగా బీసీలపై ఎటువంటి వివక్ష కనబరుస్తున్నారో బీఆర్ఎస్ కాంగ్రెస్ వారు శాసనసభ ఎన్నికల్లో కేటాయించిన సీట్లను బట్టి మనకు తెలుస్తుంది.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



రాముడు, సీత, లక్ష్మణుడు... రామాయణం గురించి భవిష్యత్తు తరాలకు అందించిన మహా నీయుడు వాల్మీకి అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రామరాజ్యం గురించి తెలియజేసిన వాల్మీకి చిరస్మర ణీయుడని పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బోయపల్లి రోడ్డులో కొత్తగంజి సమీపంలో ఉన్న వాల్మీకి రామాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలకు హాజరయ్యారు. దేవాలయంలో పూజల అనంతరం మంత్రి ప్రసంగించారు.ఆదర్శ పరిపాలన అంటేనే రామరాజ్యం అని వాల్మీకి రామాయణం ద్వారానే మనకు తెలిసిందన్నారు. అన్నదమ్ముల ఆత్మీయత, భార్యాభర్తల అనుబంధం, ప్రజలను చల్లగా చూసే పరిపాలన గురించి రామాయణం ద్వారానే మనకు తెలిసిందన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న వాల్మీకి రామాలయం చిన్న గుడిలో ఉండేదని ప్రస్తుతం విశాలవై న దేవాలయాన్ని నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు. భగవంతుని ఆశీస్సులతో మహబూబ్ నగర్ ను మరింత అభివృద్ధి చేసుకుంటామని మంత్రి తెలిపారు.

# ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఘనస్వాగతం

నవతెలంగాణ- బాలానగర్



నవాబుపేట మండలంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాసరెడ్డి తో కలిసి ముందుగా పర్వతపూర్ మైసమ్మ దేవత ఆశీస్సులు తీసుకుని అనంతరం రుద్రారం,కొండాపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఏళ్ళ గా ఉన్న తాగునీటి సమస్యను తీర్చి,ఇంటిగడపకే మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా చేసినందుకు ఎమ్మెల్యేకి ,ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటేసి, తమ విశ్వాసం చాటుకుంటామని గ్రామవాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ..ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. .పనిచేసే ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు.మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు ఆయన వెంట నవపేట మండలానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# కేసులకు భయపడొద్దు. ప్రజలకు కాంగ్రెస్ అభయం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహబూబ్నగర్ నియోజక వర్గంలో అధికార పార్టీకి చెందిన మంత్రి నాయకుల బెదిరింపులకు కేసులకు ప్రజలు భయపడొద్దని కాంగ్రెస్ పార్టీ అభయమిస్తుందని మాజీ ఎమ్మెల్యే వై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ 35. వార్డు. ఐఎన్ యూసీ జిల్లా ప్రెసిడెంట్ రాములు యాదవ్ గారి ఆధ్వర్యంలో న్యూ మోతి నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి. మరియు అధికార ప్రతినిధి జహీర్ అక్తర్. 35 వ. వార్డులో ఉన్న ఓటర్లకు 6.గ్యారెంటీలు ప్రజలకు వివరిస్తూ వచ్చారు. రాష్ట్రంలో జిల్లాలో అభివృద్ధి శూన్యం ప్రశ్నించారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పాలమూరు అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించానని మాజీ ఎమ్మెల్యే గుర్తు చేశారు. మహబూబ్ నగర్ ప్రజలు ప్రశ్నిస్తే వారిపైన కేసులు. కబ్జాలు. బెదిరింపులు. దాడులు. జరుగుతున్నాయి. 35 వ న్యూ మోతి నగర్ లో అభివృద్ధి ఆమడ దూరంగా ఉంది. ఐదు సంవత్సరాల కాలంలో ఎస్సీ రిజర్వేషన్ కాలనీ కాలనీలో రోడ్డు కూడా వేయలేకపోయారని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎక్కువ మొత్తంలో బీసీలపైనే కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. తొందరలో కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా నేను గెలుపొందుతునన్న్ దిమ వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి వారికి మేలు చేసేలా స్కీమ్ లు ఉండాలని అన్నారు. రాష్ట్రంలో 6.గ్యారెంటీలు ప్రతి వ్యక్తికి మరియు ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అమలు అయ్యేలా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ హయంలో ఎక్కడ కూడా న్యాయం కనబడటం లేదన్నారు. కార్యక్రమంలో: బిక్కరి అనితామధుసూదన్ రెడ్డి. బెక్కరి మధు. లక్ష్మణ్ యాదవ్. సిరాజ్ ఖాద్రి. అజ్మత్ అలీ.అమరేందర్ రాజు. సాయిబాబా. ఏర్పుల నాగరాజు. .శేఖర్ యాదవ్. ఫాయాజ్. మమ్మద్ కాదర్. కిషన్ నాయక్. తాహెర్. అబ్దుల్ హక్. అజీజ్. కిరణ్. రవి. కిషన్ నాయక్. దేవేందర్. లక్ష్మీ. సుజాత.శ్రీహరి నాయక్. మొయిజ్. మరియు పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రాయపల్లి గ్రామంలో పాలెం నాగమ్మ(85) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. .కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధర్ గౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, డైరెక్టర్ మల్లేష్ గౌడ్, రాజాపూర్ మండల యువత ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు పాలెం భాస్కర్ గౌడ్, ఉద్దేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహులు గౌడ్, ఈశ్వరయ్య గౌడ్, తిరుపతయ్య గౌడ్, పాశం నర్సింలు, గోపాల్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, కేశవులు గౌడ్, వెంకటేష్ గౌడ్, నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామరాజ్య సాధన కోసం కృషి చేస్తాను

**బిజెపి పాలమూరు ఎమ్మెల్యే అభ్యర్థి మిథున్ రెడ్డి**

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆదికవి మహర్షి వాల్మీకి రాసిన తొలి గ్రంథం రామాయణం అని రాముడి పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు అని అలాంటి రామరాజ్య స్థాపనకై నా వంతుగా కృషి చేస్తానని బిజెపి పాలమూరు ఎమ్మెల్యే అభ్యర్థి మిథున్ రెడ్డి అన్నారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మచారి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగురావ్ నామాజీ . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుడాక బాలరాజు .పి శ్రీనివాస్ రెడ్డి అచ్చిగట్ల అంజయ్య. ఎమ్మెల్యే అభ్యర్థి మిథున్ రెడ్డి పాల్గొని మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలను చూసి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి మీడియా సెల్ పాలమూరు జిల్లా కన్వీనర్ కోసిగి సతీష్ కుమార్. వాల్మీకి యువసేన జిల్లా అధ్యక్షుడు కావాలి దుర్గాప్రసాద్ నాగరాజు వాల్మీకి .శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు

- అభివృద్ధి చేసిన నాయకులే ప్రజలను భయపెడతారా ?
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎంఆర్
- మంత్రి ప్రచారం సొమ్మొకడిది సోకొడిది లా ఉంది
- మాజీ ఎమ్మెల్యే వై శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎన్నికల నిబంధనలను పట్టించు కోకుండా ప్రజలను భయపెడుతూ తప్పుడు ప్రచారం చేస్తున్న బి.ఆర్.ఎస్ నాయకుల మాటలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర నియోజకవర్గ పార్టీ అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాయంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై శ్రీనివాస్ రెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడారు. మా రాష్ట్ర నాయకత్వం ఢిల్లీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు విడుదల చేసే నిధులను నవంబర్ రెండో తారీకు లోపు ఇవ్వాలని ఫిర్యాదు చేసితే జీర్ణించుకొని బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. రైతు బంధు పెన్షన్ ఇతర సంక్షేమ పథకాల నిధులు 2019 ఎన్నికలలో నిబంధనలు పాటించకుండా ఓటింగ్ రోజు వారి ఖాతాల్లో వేసి తప్పుడు మార్గంలో అధికారంలోకి వచ్చిన విషయం వారు గుర్తు చేశారు. ఇప్పటికీ ఏ రాష్ట్రంలో ఈ జిల్లాలో కొందరు అధికారులు పోలీసు సిబ్బంది అధికార పార్టీ నాయకుల్లాగా పని చేస్తు న్నారని వారు తమ పద్ధతిని మార్చుకోవాలని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేటీఆర్ హరీష్ రావు రంగా బిర్లా మాదిరిగా వేషాలేసి పూటకో మాట మాట్లాడుతుంటే స్థానిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ కూడా అంతకుమించి గత ప్రభుత్వాలు మంజూరు చేసిన రోడ్లకు రంగులు వేసి అభివృద్ధి అంతా నాదే అంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నేటికీ ఏ బస్తీల్లో ఏ కాలనీలో ఈ పది సంవత్సరాల కాలంలో రోడ్లు మురికి కాలువలు వీధిలైట్లు లేవని వారు అన్నారు. తప్పుడు మార్గంలో అవినీతికి అడ్డగా మారి పనులను నాణ్యత లేకుండా పనిచేస్తూ అక్రమ సంపాదించుకున్నారని వారు ఆరోపించారు.అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం 9 సంవత్సరాలుగా ఎదురు చూసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఒక్క డీఎస్సీ వేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి రెగ్యులర్ గా ఉద్యోగ క్యాలెండరు ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ నాగరాజుగౌడ్ సిరాజ్ కాద్రి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 'కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ని కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దించొద్దు'

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఇంధనాలు పరిశ్రమ అధిపతి కిచెన్న గారి లక్ష్మారెడ్డిని కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల్లో బరిలో దింపొద్దని రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు.నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరులో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమ అధిపతి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం శాసనసభ నియోజకవర్గం అభ్యర్థిగా ఎంపిక చేసినట్టు తన రెండవ జాబితాలో విషయం ఆయన గుర్తు చేశారు.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని సుమారు 32 గ్రామాల ప్రజలు కాలుష్యం బారిన పడుతున్న ఇథనాల్ పరిశ్రమ కు యజమానిగా ఉంటూ పరిశ్రమ వల్ల అన్ని ప్రయోజనాలు ఉన్నాయని అబద్దాలు ప్రచారం చేసిన కె ఎల్ ఆర్ గారిని కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వద్దని ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక కమిటీ తరఫున డిమాండ్ చేశారు.సహజ వనరుల విధ్వంసం చేసే పరిశ్రమల యెడల కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని స్పష్టం చేయాలని ఆయన కోరారు.

చిత్తనూరు ఇథనాలు పరిశ్రమ రద్దు చేయాలని రెండు సంవత్స రాలుగా వేలాదిమంది ప్రజలు శాంతియుతంగా పోరాటం చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజల విజ్ఞప్తినే లెక్కచేయకుండా ఏకపక్షంగా పరిశ్రమలు నడపడానికే నిర్ణయించుకున్న లక్ష్మారెడ్డి గారిని శాసనసభ్యుడిగా నిలబెట్టడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజా సంక్షేమం కోరే నాయకులకు కాకుండా లాభాపేక్ష గలిగిన వ్యాపారస్తులకు అవకాశం కల్పిస్తున్నట్టు ప్రజలు భావించే అవకాశం ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పునరాలోచన చేసి లక్ష్మారెడ్డికి ప్రకటించిన శాసనసభ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని, తద్వారా ప్రజలలో విశ్వాసం కలిగించాలని కోరారు.

# కొనసాగుతున్న సంతకాల సేకరణ

**నవతెలంగాణ-నారాయణపేట టౌన్**

మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై సంతకాల సేకరణ సేకరిస్తున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉడుమల గిద్ద గోపాల్ అన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, ఇతర పేదవారిపై జరుగుతున్న దాడులను, హత్యలను, అత్యాచారాలను, అరికట్టాలని, రాజ్యాంగ హక్కులు, అమలు చేయాలని కోరుతు రాష్ట్రపతికి అందించటానికి జరిగే సంతకాల సేకరణ శనివారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కేంద్రంలో దళిత వాడలో నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐఏడబ్ల్యూ), కెవిపిఎస్, డిబిఎస్యు కమిటీల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉడుమల గిద్ద గోపాల్ మాట్లాడుతూ డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవడం, రిజర్వేషన్లు ఎత్తివేయాలనే ఆలోచనను విరమించుకోవాలని కోటి సంతకాలు లక్షలాదిమంది దళిత గిరిజనులతో డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా జరుగు ఉద్యమంలో దళిత,గిరిజన పేదలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు .జిల్లా వ్యాప్తంగా జరుగు సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు.కార్యక్రమంలో డిబిఎస్యు జిల్లా కార్యదర్శి చిన్నయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి హనుమంతు, సిఐటియు మండల కార్యదర్శి జోషి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శివకుమార్, ప్రకాష్, దొబ్బలి మల్లేష్, లక్ష్మణ్, బుగ్గప్ప, కాశప్ప, తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నివారణలో విద్యార్థినులదే కీలకపాత్ర

- **జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత**

**నవతెలంగాణ-అలంపూర్**

బాల్య వివాహాల నివారణలో విద్యార్థినీలే కీలకపాత్ర పోషించాలని జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత అన్నారు. శనివారం అలంపూర్ మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాల నందు విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కమలాపురం కవిత మాట్లాడుతూ బాలికలు పాఠశాల దశలోనే శ్రద్ధగా చదువుకోవాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి విద్యార్థిని కృషి చేయాలని, తల్లిదండ్రులకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించి బాల్యవివాహాలను నివారించాలని, సెల్ ఫోన్లు మంచికంటే చెడు వ్యసనాలు అధికంగా వస్తాయని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సీటీలం పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయంలో 100, 1908 టోల్ ఫ్రీ నెంబర్లను ఉపయోగించుకోవాలని విద్యార్థినిలకు సూచించారు. బాలికలు చదువుకోవడం వల్ల భవిష్యత్తులో పురుషులతోపాటు, మహిళలకు కూడా సమానమైన అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, లోక్ అదాలత్ ఇన్చార్జి సాయితేజ, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆంజనేయులు, సిబ్బంది పరుశురాం పాల్గొన్నారు.



## 30న మక్తల్‌కు మందకృష్ణ మాదిగ రాక

**ఊట్కూర్ :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై వచ్చే పార్లమెంటు సమావేశాలలో బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా సన్నహాక సదస్సు మక్తల్ లో నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డీకే నరసింహ మాదిగ జిల్లా మండల నాయకులు హనుమంతు మాదిగ శంకర్ మాదిగ మహేష్ మాదిగ రాజు మాదిగ నరసింహ మాదిగ శనివారం ఒక ప్రకటనలు తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

**కృష్ణ :** మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నుండి శుక్రవారం వాకిటి శ్రీహరికి టికెట్ రావడంతో శనివారం కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు మండల కేంద్రంలో పటాస్ కేక్ కటింగ్ తో సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజప్ప గౌడ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె సురేష్, సిద్ధప్ప, రవి గౌడ, నారాయణ, తిమ్మప్ప, సిద్ధప్ప గౌడ, తంగడగి సంతోష్ కుమార్, షబ్బీర్ అలీ, మహేష్, షారుక్, తదితరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేయిస్తున్న బీఆర్ఎస్

**నారాయణపేట టౌన్ :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు నారాయణ పేట జిల్లాకు బార్డర్‌లో ఉన్న కర్ణాటక రాష్ట్ర గ్రామాల నుండి మనుషులకు కూలీ డబ్బులు ఇచ్చి దామరగిద్ద మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రచారం చేయడానికి పిలిచి కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆరోపించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు కర్ణాటక నుండి వచ్చిన మనుషులను కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అడ్డు తగిలి ఏంటని ప్రశ్నించగా కూలి డబ్బులు ఇస్తే ప్రచారానికి వచ్చినట్లు తెలిపారు. ఇకమీదట ఇలా కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేయకూడదని నాయకులు మందలించినట్లు తెలిపారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

**ధరూర్ :** గద్వాల నియోజకవర్గంలో కె.టి దొడ్డి మండల పరిధిలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా లోగా కుచినెర్ల గ్రామంలో గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీ నాయకులు ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి సమక్షంలో గులాబీ కండువా కప్పి వారికి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, జెడ్పిటిసి రాజశేఖర్,పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుందు రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పేరెంట్స్ సమావేశం

**నవ తెలంగాణ-నారాయణపేట టౌన్**

నారాయణపేట మండల పరిధిలోని జాజాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము నిర్వహించారు.ఈ సమావేశంలో తల్లిదండ్రులకు పిల్లలచే పుష్పమిచ్చి సాధారణంగా సమావేశానికి ఆహ్వానం పలికారు.ఈ సమావేశంలో ఎస్ఏ-01 పరీక్షలకు సంబంధించి గ్రేడు మార్కులను తెలియజేశారు. వర్కుబుక్ ప్రాధాన్యతను, కేంద్ర ప్రభుత్వం అందరూ విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) అను గుర్తింపు సంఖ్యను గురించి తెలియచేసారు.దీనికి సంబంధించి ఒక కాన్సెంట్ ఫామ్ (అవును /కాదు) తల్లిదండ్రుల దగ్గర తీసుకోవలసి ఉన్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనము, విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు రావడం మరియు తదితర విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీజీ కనకప్ప మాట్లాడుతు విద్యార్థులను సక్రమంగా పాఠశాలకు తల్లిదండ్రు గుర్తించాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకమైన రగతులను నిర్వహిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము హెడ్మాస్టర్, హెచ్ భాను ప్రకాష్, శోభారాణి, విజయ్ కుమార్, లక్ష్మణ్, మధుసూదన్ రావు,నిర్మల,శిరీష,సురేఖ, కృష్ణవేణి, మాణిక్యప్ప, వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయ బంధం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

**నవ తెలంగాణ-నారాయణపేట టౌన్**

రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శనివారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎస్.డి.సి రాజేందర్ గౌడ్, జడ్పీ సి.ఈ.ఓ శైలజ, బి.సి వెల్ఫేర్ డి. కృష్ణమాచారి, జిల్లా అధికారులు జాన్ సుధాకర్, రాణా ప్రతాప్, డి.పి.ఆర్.ఓ. రషీద్, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**గట్టు :** మండలంలోని వివిధ గ్రామాలలో బల్గేర, మాచర్ల, గట్టు, రాయపురం,చాగదోన,తుమ్మలపల్లి, ఇందువాసి,చమన్ ఖాన్ దొడ్డి, గ్రామాలలో శ్రీ వాల్మీకి జయంతి వేడుకలను జడ్పిటిసి బస్సు శ్యామల హనుమంత నాయుడు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంత నాయుడు ,రాము, కిష్టప్ప, రంగస్వామి, రాయపురం రాముడు, వీరేష్, నల్లరెడ్డి, మాద్దిలేటి, బాసు గోపాల్ తిమ్మప్ప, ఈరన్న నాయుడు, జగదీష్, నాగేంద్ర ,రాజా గోపాల్, రామాంజనేయులు, రాజు, డోలు ఈరన్న పాల్గొన్నారు.

**అలంపూర్ :** వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని అలంపూర్ పట్టణంతోపాటు లింగనవాయి, క్యాతూరు, బుక్కాపురం, కోనేరు, బైరాపల్లి తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

**ఉండవల్లి :** మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో వాల్మీకి జయంతి ఉత్సవాలు ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు కొనసాగాయి. శనివారం ఉదయం వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ఆయన జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో నారాయణమ్మ వరమేష్ రెడ్డి. రవికుమార్ గౌడ్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కబడ్డీ టోర్నీ, సందేరాళ్ల పోటీలు ప్రారంభం

**నవతెలంగాణ-ధరూర్**

వాల్మీకి జయంతి సందర్భంగా ధరూర్ మండల పరిధిలోని ర్యాలం పాడు గ్రామం లో వాల్మీకి జయంతి పురస్కరించుకొని గ్రామంలో ఏర్పాటు చేసిన పోటీలను ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి హాజరై ప్రారంభించారు అంతకు ముందు గ్రామంలోని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, క్రీడా స్ఫూర్తి తో ఆటలు ఆడలని, గెలుపు ఓటమి న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కరెమ్మ, ఉప సర్పంచ్ చిట్టెం వెంకట్రామి రెడ్డి, నర్సింహులు గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, అంపన్న రంగ రెడ్డి, గంజాన రాముడు, రంగన్న గౌడ్, నాగన్న, బుడ్డల కృన్న, తిప్పన్న, గోవిందు. సేరు నర్సింహులు, బంగారప్ప, నర్సన్న, నడేన్న, సందుల నాగన్న, కురుమన్న, సాయన్న, బతుకన్న, దామోదర్ రెడ్డి, గుద ఈరన్న, బుడ్డ నరసింహులు, ముక్కరి నరసింహులు, పెద్ద నరసింహులు, బుడ్డ దౌలన్న, సురేష్, దౌలన్న పాల్గొన్నారు



## ముగిసిన నవరాత్రి, దసరా ఉత్సవాలు

**ఊట్కూర్ :** మండల కేంద్రమైన ఉట్కూర్‌లోని భవాని మాత ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమం అన్నదాన కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు. సోమవంశీయ సహస్రార్జున క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అశోక్ గౌడ్, స్థానిక సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి అరవింద్ కుమార్, బీఆర్ఎస్ మండల నాయకులు శివరామరాజు, నారాయణరెడ్డి, క్షత్రియ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫీలింగ్ వర్క్ పరిశీలించిన ఎంపీడీవో

**ఊట్కూర్ :** మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని నర్సరీలో జరుగుతున్న ఫీలింగ్ వర్క్ పనులను శనివారం ఎంపీడీవో రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే విధానం గురించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈసీ శ్రీనివాస్, పంచాయత్ కార్య దర్శి సుమారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**ఊట్కూర్ :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శనివారం ఏకరూప దుస్తువుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల సమనతకు, క్రమశిక్షణకు ప్రతిరూపమే ఏకరూప దుస్తువులన్నారు. కార్యక్రమంలో పాఠశాల, ఉపాధ్యాయురాలు శ్వేత, చైర్మన్ చిన్న నర్సిలు, శేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**అలంపూర్ :** ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకో వాలని సిఐ రాజు సూచించారు. శనివారం మండల పరిధిలోని లింగనవాయి క్యాతూర్ గ్రామాల్లో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లా డుతూ ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరికి సమానంగా ఉంటుందని ఎలాంటి భయము, ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా ఉపయోగించు కోవచ్చునని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎవరైనా చట్ట విరుద్ధంగా వ్యవహరించిన, శాంతిభద్రతలకు భంగం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పురవీధుల్లో కవాతు నిర్వహించారు.

## ఆలయాల మూసివేత

**అలంపూర్ :** అలంపూర్ పట్టణంలోని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయా లను చంద్రగ్రహణం వున్న సందర్భంగా శనివారం సాయంత్రం 5 గంటలకు ఆలయములు మూసి దర్శనములు నిలిపివేశారు. తిరిగి ఆలయాలను ఆదివారము ఉదయం 5గంటల 30నిమిషాల నుండి ఆలయ శుద్ధి, సంప్రోక్షణ నిర్వహించిన అనంతరం ఉదయం 9 గంటలకు మహా మంగళ హారతి తో దర్శనములు పునః ప్రారంభమవుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ధరూర్ :** గద్వాల నియోజకవర్గం పట్టణంలోని గజ్జెలమ్మ వీధి మాజీ కౌన్సిలర్ నాగ శంకర్ కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అభయహస్తం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇషాక్,గోపాల్, కొత్త గణేష్, షాషా, సవారన్న, ఆనంద్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## నెలవారి సమావేశం

**నారాయణపేట టౌన్ :** బిసి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి కృష్ణమాచారి ఆధ్వర్యంలో వసతి గృహ సంక్షేమ అధికారుల నెలవారి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వసతి గృహ సంక్షేమ అధికారులకు వసతి గృహాలపరిసరాల పరిశుభ్రత, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యార్థుల ఆరోగ్యం, చదువు విషయంలో దిశా నిర్దేశం చేశారు. అనం తరం రిటైర్డ్ జిల్లా బిసి సంక్షేమ అభివృద్ధి అధికారి రాజయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నారాయణ పేట జిల్లా బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది మౌనం పాటించారు.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ

**ఉండవల్లి :** జోగులమ్మ గద్వాల జిల్లా పరిషత్ ఉప కార్యనిర్వాహకారి ముసాయిదా బేగం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడ విద్యా బోధనలు మధ్యాహ్నం భోజనము పరిశీలించారు. శనివారం మనపాడు మండల పరిధిలోని బోరవెల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల సందర్శించి అక్కడ విద్యార్థుల విద్య బోధనలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనము నాణ్యతగా ఉండే తట్టు చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



# బీఆర్ఎస్‌లోకి చేరికలు



**నవతెలంగాణ- వనపర్తి**

బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ఆధ్వర్యంలో జగత్ పల్లి గ్రామానికి చెందిన తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి , ఫార్మల్ నేషనల్ బాక్సర్ ఏ.ప్రతాప్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో శనివారం జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ , మీడియా సెల్ ఇంఛార్జి నందిమల్ల అశోక్, నాయకులు బీచుపల్లి యాదవ్, పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** ఆత్మకూరు మండల పరిధిలోని మోట్లంపల్లి గ్రామానికి చెందిన 25 మంది యువకులు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఆదరణ చూసి పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ ,గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు భగవాన్, గడ్డం గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మ హామీ ఇచ్చింది కాంగ్రెస్ అమలు చేస్తుంది

- మరోసారి అవకాశం ఇవ్వాలన్న వారికి ఓటు వేయరాదు
- ఆత్మగౌరవం లేకనే పార్టీ మారాను
- ఎన్నికల్లో గెలిస్తే ప్రతి ఎకరాకు సాగునీరు
- ఎమ్మెల్సీ కాశిరెడ్డి నారాయణరెడ్డి జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింఘ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు , రాఘవేందర్ రెడ్డి



**నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతి నిధి / కల్వకుర్తి రూరల్**

కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ కాంగ్రెస్ ఇస్తామని హామీ ఇచ్చింది తెలంగాణ ప్రజల కల నెరవేర్చింది. ఇప్పుడు నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో ఆరు పథకాల ను అమలు చేస్తామని మేనిఫెస్టోలో రూపొందించారు. ఎన్నికల్లో గెలవగానే సోనియమ్మ హామీని అమలుపరుస్తామని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి నియోజకవర్గం ఆకుతోటపల్లి, సింగంపల్లి, ఆమనగల్ ,ఖానాపూర్ గ్రామాలల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిమంది కార్యకర్తలు టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరి కండువా కప్పుకున్నారు. 14 సంవత్సరాల పోరాటాన్ని చూసి ఆత్మబలిదానాలు ఆపడానికి కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. వచ్చిన రాష్ట్రంలో సమున్నత అభివృద్ధి కోసం ఆరు పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతామని హామీ ఇచ్చారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రతినెల రూ 2500 గ్యాస్ సిలిండర్ రూ 500 మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇక రైతు భరోసా కింద కౌలు రైతులకు రైతులకు రు-15,000 వ్యవసాయ కూలీలకు రూ 12,000 వరి పంటకు బోనస్ కింద రూ 500 చెల్లిస్తామని చెప్పారు. గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 2 యూనిట్లు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. పేదలు నిర్మించుకునే ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు పేరుతో ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షలు ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం ఇవ్వబోతున్నామన్నారు. నీళ్ల నిధులు నియామకాలు సిద్దిపేట సిరిసిల్ల గజ్వేల్ కు తప్ప మిగతా తెలంగాణ ప్రజలకు దక్కలేదన్నారు. ఏడు సంవత్సరాలు దాటినా పాలమూరు రంగారెడ్డి తిప్పల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పాలన నుండి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబ కబంధహస్తాల నుండి రాష్ట్రాన్ని కల్వకుర్తి నియోజకవర్గాని విముక్తి చేయాల్సిన అవసరం మనపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# మనుగడలో లేని టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా సమర్పించడం ఏంటీ ? : నాగం



**నవ తెలంగాణ- కందనూలు**

బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీగా కొనసాగుతూ.. మనుగడలో లేని టీఆరెస్ పార్టీకి రాజీనామా సమర్పించడం ఏంటని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత నాగం జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ మేరకు కూచకుళ్ళకు పత్రికా ముఖంగా లేఖ రాశారు. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీగా కొనసాగుతున్న పార్టీకి, పదవికి రాజీనామా చేయకుండా దొడ్డి దారిన తన కుమారుడిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన రెండు నెలలకే కుట్ర, కుతంత్రాలతో మోస పూరితంగా తన కుమారుడికి పార్టీ టికెట్ దక్కించుకున్నా రన్నారు. దామోదర్ రెడ్డి, ఆయన కుమారుడు రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఏంటో కార్యకర్తలు, ప్రజలకు వివరించ గలరా.. అని ప్రశ్నించారు. "మనుగడలో లేని టీఆర్ఎస్ పార్టీకి రిజైన్ చేస్తారా.. ? కుమారుడికి కాంగ్రెస్ టికెట్ ఇప్పించుకున్న మీరు బీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవిలో ఉంటూ కాంగ్రెస్‌కు ఓటేయమని అడిగే నైతిక హక్కు ఉంటుందా..? అని ప్రశ్నించారు." నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలను అమాయ కులుగా భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. "మనుగడలో లేని టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బీఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావుకు రాజీనామా లేఖ పంపిస్తారా..? అని ప్రశ్నించారు." నైతిక విలువలు పాటించే వారైతే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయాలన్నారు. ఆ పార్టీ ద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి, శాసన మండలి చైర్మన్ (స్పీకర్) ఫార్మాట్లో రాజీనామా సమర్పించా లన్నారు. బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడం అంటే దొడ్డిదారిన కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్నట్లు కాదన్నారు. "మీలో నిజాయితీ, విలువలు ఉంటే బీఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి, తన కుమారుడికి ఓటేయమని నియోజకవర్గ ప్రజలను అడగాలన్నారు. చిత్తశుద్ధి లేని రాజీనామా ఎందుకూ చెల్లని చిత్తు కాగితంతో సమానమని ప్రజలకు తెలుసన్నారు. "మోసపూరితంగా వ్యవహరించడం మీ సహజ నైజం కావొచ్చేమో కానీ ప్రజలు మాత్రం హర్షించరన్నారు. పైసాకు పనికిరాని తన రాజీనామా.. పార్టీకి, పార్టీ ద్వారా సంక్రమించిన ఎమ్మెల్సీ పదవికి వర్తించదని తెలిసి కూడా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల సానుభూతి పొందాలని చూడటం వృథా ప్రయాస అని గుర్తించాలన్నారు. చట్ట రీత్యా చెల్లుబాటు కాని కాగితంతో అధికారం కోసం ఇంతగా దిగజా రాల్సిన అవసరం లేదన్నారు. పదవులు వస్తాయి, పోతాయన్నారు. రాజకీయాల్లో విలువలు పాటించని మీరు ప్రజలకు సేవలు చేస్తారనే భ్రమలు ఎవరికీ లేవన్నారు.

**పార్టీ మార్పుపై కార్యకర్తలదే తుది నిర్ణయం: డా. నాగం జనార్ధన్ రెడ్డి**
**నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి**


ఇతర పార్టీలో చేరడంపై కార్యకర్తల అభీష్టంమేరకే నడుచుకుంటానని.. మాజీ మంత్రి డా. నాగం జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్‌లో ఉనికిని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి.. పార్టీ ఔన్నత్యాన్ని పెంచిన తనకే టికెట్ ఇవ్వకపోవడం బాధాకరమని చెప్పారు. తనకు టికెట్ ఇవ్వకపోవడానికి కారణమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. బోగస్ సర్వేల పేరుతో మోసం చేసి రాష్ట్రంలో పార్టీని నాశనం చేశారని మండిపడ్డారు. పార్టీలో కష్టపడి పనిచేసిన సీనియర్లకు తగిన గౌరవం దక్కడం లేదని.. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన రెండో లిస్టులో ఈ విషయం స్పష్టమైందని తెలిపారు. తనతో చర్చించడానికి ఇతర పార్టీల నేతలు వస్తే కాదనబోనని నాగం వెల్లడించారు. ఇప్పటికే తన కార్యకర్తలు వారి అభిప్రాయాలు వెల్లడించారని.. వారి అభీష్టానికి అనుగుణంగా నడుచుకుంటానని చెప్పారు.

# విద్య సంస్కృతి కలలకు పుట్టినిల్లు వనపర్తి


- అభివృద్ధిలో దూసుకుపోతున్న వనపర్తిలో పాగా ఎవరిది
- మంత్రి నిరంజన్ రెడ్డి ,చిన్నారెడ్డి మధ్య పోటీ

**కవులు కళాకారులకు పుట్టినిల్లు విద్యాసంస్థలు మేధావులకు మెట్టినిల్లు వనపర్తి. చారిత్రాత్మక రాజుల కోట ఉన్నత విద్యాలయాలు ప్రజాస్వామ్యాన్ని పరిపూర్ణ స్థాయిలో అమలు చేస్తున్న రాజకీయ నాయకులు ఉండడం ఈ జిల్లాకు పెట్టింది పేరు. కృష్ణానదికి అతి సమీపంలో ఉంది జూరాలన్నీ అందుతున్న వనపర్తి జిల్లా వ్యవసాయ పంటలు బాగా పండుతాయి. 1952 నుండి 16 సార్లు జరిగిన ఎన్నికలలో 12సార్లు రెడ్డి సామాజిక వర్గం ఎమ్మెల్యేగా గెలవగా నాలుగు దఫాలు బీసీలు గెలిచారు. అక్షరాస్యతలోనూ చైతన్యం లోను వనపర్తి జిల్లా ప్రజలు ముందువస్థలో ఉంటారు. 2023 లో జరిగే ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారో చూడాలి.**

**నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి**





వనపర్తి నుండి 1952లో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా సురవరం ప్రతాపరెడ్డి పోటీ చసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చసిన ఆర్ సి రెడ్డి పై 4323 ఓట్ల తేడాతో గెలిచారు. సురవరం ప్రతాపరెడ్డి మంచి రచన శైలి కలిగినవాడే గాక మొట్టమొర తెలంగాణ నుండి మీడియాలో ఉండి పత్రికా రంగాన్ని అభివృద్ధి చేశాడు. 1952 నుండి 57 మధ్యలో ఎమ్మార్ రెడ్డి పిఎస్పీ అభ్యర్థిగా గెలిచారు. 1950 ఏల్లో పద్మనాభరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు. 1962లో కుముదినీ దేవి స్వతంత్ర అభ్యర్థి జీఎస్ రెడ్డి పై గెలుపొందారు. 1967 లో తిరిగి ఆమెనే గెలిచారు. 1972లో అయ్యప్ప 1975లో జయరాములు 83 లో బాలకృష్ణయ్య 85లో తిరిగి బాలకృష్ణయ్య గెలుపొందారు. 1989లో చిన్నారెడ్డి 94లో రావుల చంద్రశేఖర్ రెడ్డి 99లో చిన్నారెడ్డి 2004లో చిన్నారెడ్డి 2009లో చంద్రశేఖర్ రెడ్డి 2014లో చిన్నారెడ్డి 2018లో నిరంజన్ రెడ్డి గెలుపొందారు. 12సార్లు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు గెలవగా నాలుగుసార్లు మాత్రం బీసీలు గెలుపొందారు.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా మంత్రిగా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా బాధితులు నిర్వహిస్తున్న నిరంజన్ రెడ్డి కి నియోజకవర్గంలో మంచి పేరుంది. కల్వకుర్తి తో పాటు పాలమూరు రంగారెడ్డి ద్వారా ఈ నియోజకవర్గానికి సాగునీరు అందించడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారనే పేరు వచ్చింది. మెడికల్ కళాశాల వెటర్నరీ ఫిషరీస్ యూనివర్సిటీ తోపాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయనకు ఉంది. మొదట అభ్యుదయ భావజాలంతో ఉండి తర్వాత న్యాయవాద వృత్తిని చేపట్టిన నిరంజన్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చినాక సేవే లక్ష్యంగా పనిచేస్తున్నారు. వనపర్తి నుండి రెండోసారి గెలవడానికి ఆయన విశేష కృషి చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ నుండి మాజీ మంత్రి చిన్నారెడ్డి టికెట్ ఆశించారు. ఏఐసీసీ సభ్యునిగా ఉన్న చిన్నారెడ్డి కి టికెట్ తప్పనిసరిగా వస్తుంది.టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యనే గట్టి పోటీ ఉంటుంది. మరో నాలుగు రోజుల్లో నామినేషన్ల గడువు రానుండగా కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థులలో ఎవరు గెలుస్తారో చూడాలి.

- **కలెక్టర్ వల్లూరు క్రాంతి**

## నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లు



**నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల**

సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో చేపట్టే నామినేషన్ ప్రక్రియ కొరకు ఏర్పాట్లను చేపట్టాలని, నామినేషన్ల ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు వల్లూరు క్రాంతి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాలు నందు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్లు , పరిశీలన, ఫారమ్ 7-ఎ. దరఖాస్తు ప్రిపరేషన్ పై మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల స్వీకరణ, వాటి పరిశీలన, నామినేషన్ల ఉప సంహరణ వంటి అంశాలు చాలా కీలకమైన ప్రక్రియలని, వాటిపై కుణ్ణంగా అవగాహన పెంపొందించుకోవాలని, నామినేషన్ల ప్రక్రియ కోసం చేయవలసిన పనులు, రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, సిబ్బంది ఎవరెవరు ఏ పనులు నిర్వహించాలనేది ముందే ఏర్పాటు చేసుకొని పూర్తి ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని, 2 కంప్యూటర్స్, స్కానర్, ఫాక్స్, 4 సెట్ల ఓటరు జాబితా, సిసి టివి, వీడియోగ్రాఫర్, వాల్ క్లాక్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ మైక్ తప్పనిసరిగా ఉండాలని, అకౌంట్ రిజిస్టర్స్, ఎంసిసి గైడెన్స్, స్పీడ్ ఎక్కువగా ఉన్న ఇంటర్నెట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యారికేడింగ్ వ్యవస్థ పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థి నామినేషన్ల పరిశీలన రోజుకు 25 సంవత్సరములు నిండి ఉండాలని, నామినేషన్ వేశాక అభ్యర్థితో ప్రమాణం చేయించాలని, ప్రమాణం చేసినట్లుగా ధృవీకరణ పత్రం ఇవ్వాలని, ఒక అభ్యర్థి నాలుగు నామినేషన్ సెట్ల వరకు వేయవచ్చునని, ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 3.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణకు సమయమని, ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిబంధనల మేరకు ఉదయం 11 గం.ల కంటే ముందు మధ్యాహ్నం 3:00 గంటల తరువాత నామినేషన్లను స్వీకరించరాదని ఆదేశించారు. నామినేషన్ల స్క్రూటిని ఎక్కడ ఎప్పుడు నిర్వహిస్తారనే సమాచారాన్ని అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. అందకు కావాలసిన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ ఆఖరు రోజున పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా సాయంత్రం 3.00 గంటలు దాటిన తర్వాత నామినేషన్లు స్వీకరించరని తెలియజేయాలని, 3 గంటల లోపు వచ్చిన వచ్చిన వారికి రిటర్నింగ్ అధికారి సంతకం చేసిన స్లిప్స్ అందించాలని తెలిపారు. నామినేషన్ స్వీకరణ తేది, సమయం తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు మాత్రమే నామినేషన్ వేసే వారితో పాటు మరో నలుగురిని అనుమతించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ మొత్తాన్ని విడియోగ్రాఫి చేయించాలని సూచించారు. సమావేశం లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు అపుర్వ చౌహాన్, అదనపు రెవిన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, ఆర్‌డిఓ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థిని మార్చండి

- కాంగ్రెస్ ను బతికించాలంటే మార్పు తప్పదు
- సర్వేల్లో చిన్నారెడ్డికే ముందంజ ఉంటే...
- డబ్బులు వేసుకుని మరీ గెలిపిస్తాం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శంకర్ ప్రసాద్, సతీష్ యాదవు
- చిన్నారెడ్డి అభ్యర్థిని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకుల ప్రెస్ మీట్




**వనపర్తి :** వనపర్తి జిల్లా కేంద్రం నుంచి మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అభ్యర్థిత్వాన్ని మార్చాలని వనపర్తి జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏఐసీసీ, పీసీసీ కమిటీలను డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన రెండో విడత ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో వనపర్తి నియోజకవర్గం నుంచి చిన్నారెడ్డి పేరును ప్రకటించిన విషయం తెలిసింది. ఆయన అభ్యర్థిని నిరసిస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మెగా రెడ్డి నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శంకర్ ప్రసాద్, సతీష్ కుమార్ యాదవ్, శంకర్ నాయక్ మాట్లాడారు. గత 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న చిన్నారెడ్డికి తామంతా మూకుమ్మడిగా సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేశామన్నారు. తనకున్న తెలివితేటలతో ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, వారి కుటుంబ సభ్యులైన రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలతో మంచి సన్నిహిత సంబంధాలు ఉన్న నాయకునిగా ఎదగడం సంతోషించదగ్గ విషయమేనన్నారు. కానీ తెలంగాణను ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి సోని అమ్మకు గిఫ్టును ఇవ్వాలని చిన్నారెడ్డి పలుమార్లు తమతో చర్చించారని తెలిపారు. గతంలో మూడు పర్యాయాలు ఓడిపోయినప్పటికీ పార్టీని బతికించడంలో శ్రద్ధ చూపలేదని చిన్నారెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. ఓడిన ప్రతిసారి లండన్ వెళ్లి ఎన్నికలకు ఆరు మాసాల ముందు వచ్చి మళ్లీ నిలబడతా మనడం సరైన నిర్ణయం కాదని హెచ్చరించారు. నియోజకవర్గంలో రెండవ స్థాయి నాయకులను ఎదగనివ్వకుండా చిన్నారెడ్డి చేసిన కుట్రలు అన్నీ ఇన్ని కావని విమర్శించారు. గత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అభ్యర్థిని మార్చాలని అభిప్రాయం కార్యకర్తలు నాయకుల్లో వచ్చిందన్నారు. ఆ సందర్భంగా ఇదే చివరి అవకాశం అని చిన్నారెడ్డి చెప్పారని, ఈ ఎన్నికలకు ఎవరైనా కొత్త వాళ్లు ఉంటే చూడండి అవకాశం కల్పిద్దామని నాయకులతో పదేపదే చెప్పారని గుర్తు చేశారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీని బతికించుకోవడంలో తామంతా ఎంతో కష్టపడి తేడాను నిలబెడుతున్నామన్నారు. ఇలాంటి తరుణంలో సరైన అభ్యర్థి కోసం వేచి చూసి టిఆర్ఎస్ లో ఉన్న పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి ఇంటికి చిన్నారెడ్డి వెళ్లలేదా అని ప్రశ్నించారు. మెగా రెడ్డి కాంగ్రెస్ లో జాయిన్ అయిన తర్వాత ఆయనకు వచ్చిన మద్దతును క్యాడర్ను చూసి చిన్నారెడ్డి కి కళ్ళు మండాయన్నారు. అప్పటినుంచి తన రాజకీయ శతరాతను వినియోగించి మోసపూరిత ప్రకటనలు చేస్తూ, నాయకులను మభ్యపరుస్తూ అధిష్టానాన్ని పక్కదోవ పట్టిస్తూ నేడు ఎమ్మెల్యే టికెట్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయించుకున్నారని, ఇది లోపాయి కార్య ఒప్పందమేనని ఘాటుగా విమర్శించారు. అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తే వాళ్ళే పోటీ చేద్దామని ఒకసారి, సర్వేల ప్రకారమే ఎన్నికల పోటీ చేద్దామని మరోసారి మాటలు మార్చిన నీచుడు చిన్నారెడ్డి అని మండిపడ్డారు. పీకే, సునీల్ కాంగో, ఏఐసీసీ, స్థానికంగా చేపట్టిన ఏ సర్వేల్లోనూ చిన్నారెడ్డికి అనుకూలమైన ఫలితాలు రాలేదని వెల్లడించారు. ఒకవేళ సర్వేల్లో నిజంగానే చిన్నారెడ్డికి అనుకూలమైన ఫలితాలు వస్తే తామే స్వచ్ఛందంగా ఒక్కో నాయకుడు కనీసం 10 లక్షలైనా ఖర్చు పెట్టి కాంగ్రెస్ ను గెలిపించుకుంటామని, తన అభ్యర్థిత్వాన్ని మార్చుకొని మెగా రెడ్డికి టికెట్ ఇప్పించాలని వేడుకున్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కంటే కాంగ్రెస్ పార్టీలో క్యాడర్కు జరిగిన నష్టమే ఎక్కువ అని, చిన్నారెడ్డి నుంచి విముక్తి పొందడానికి సామంతా ఒక్కటై మెగా రెడ్డికి సపోర్ట్ చేయాల్సి వస్తుందని, తద్వారా మేఘ రెడ్డిని సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో 20 ఏళ్లుగా పనిచేసిన నాగం తిరుపతిరెడ్డిని ఆగం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చిన్నారెడ్డి రాజకీయానికి ఎంతోమంది ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఎంపీపీలు ప్రజాప్రతినిధులు సర్పంచులు అందరూ పార్టీని వీడిన సందర్భాలు కోకోనలుగా ఉన్నాయని గుర్తు చేశారు. మేఘారెడ్డికి టికెట్ రాకూడదనే దురుద్దేశంతో ఈ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు నాయకులు కలిసి ఆడిన నాటకంలో భాగమే చిన్నారెడ్డి అభ్యర్థిత్వం ఖరారు అయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఏం బౌల్ కష్టపడడానికి సిద్ధంగా ఉన్నారని, ఉమ్మడి రాష్ట్రంలో వనపర్తి నియోజకవర్గానికి ఉన్న మంచి పేరు పోగొట్టకుండా ఉండాలంటే ఏఐసీసీ పీసీసీ పునరాలోచించాలని డిమాండ్ చేశారు. మెగా రెడ్డికి టికెట్ వస్తే భారీ మెజార్టీతో గెలిపించుకోవడం తథ్యమని చెప్పారు. పీర్ల పండగల ఎన్నికల అప్పుడు వచ్చి వెళ్లే చిన్నారెడ్డిని అవసరమైతే ఎమ్మెల్సీగా తీసుకొని మంత్ర పదవి ఇవ్వాలని అధిష్టానానికి, చిన్నారెడ్డికి సూచించారు. సర్వేలు చిన్నారెడ్డికి అనుకూలంగా వస్తే కనీసం రెండు కోట్లు ఖర్చు చేసి అయినా గెలిపించుకుంటామని శ్రీనివాస్ గౌడ్ శబదం చేశారు. ప్రజా ఆదరణ లేని చిన్నారెడ్డి స్వచ్ఛందంగా మేఘారెడ్డికి టికెట్ ఇప్పించి పెద్ద మనసు చాటుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. రాజకీయంగా వనపర్తిలో కాంగ్రెసును బతికిస్తావా చేతులారా చంపుతావా అంటూ చిన్నారెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గంలో చిన్నవాడైన వంశీచంద్ రెడ్డి పెద్ద మనసు చాటుకొని ఇటీవలే వచ్చిన కసిరెడ్డి నారాయణరెడ్డి కి టికెట్ ఇప్పించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా వనపర్తి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బతికించాలంటే మెగా రెడ్డికి టికెట్ ఇప్పించాలని కోరారు. అభ్యర్థిని ప్రకటించిన బీఫారాలు ఇవ్వడానికి ఇంకా వారం రోజుల సమయం ఉందని, చిన్నారెడ్డి రేవంత్ రెడ్డి స్పందించిఅభ్యర్థిత్వాన్ని మార్చాలన్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ఎవ్వరూ నమ్మరు!! : ఎమ్మెల్యే



**నవ తెలంగాణ - కందనూలు**

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ మండలంలోని పెద్దాపూర్, గుడిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ... గతంలో ఇల్లును, కుటుంబాన్ని వదిలేసి వలస వెళ్లిన ఆరోజు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ పట్టించుకున్న పాపాన పోలేదు గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ హయాంలో వాళ్ళు పెట్టిన గోసలు గతంలో కరెంట్ అడిగితే కాల్చి చంపారు..గతంలో నీళ్ళు లేక, వానలు పడక కప్పల పెళ్లిళ్లు చేసినం.గతంలో వ్యవసాయానికి నీళ్ళు లేవు,గతంలో రైతు పండించిన పంటను కొనలేదు.గతంలో రైతుల పెట్టుబడి సాయం లేదు గతంలో రైతు చనిపోతే సాయం లేదన్నారు. .గతంలో విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేవి కావు.గతంలో ప్రాజెక్ట్ లకు శంకుస్థాపన చేసి వదిలేశారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో కేఎల్ఐ ద్వారా దాదాపు 80శాతం సాగునీరు ఇస్తున్నామన్నారు. .పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మిగిలిన 20శాతం సాగు నీళ్ళు అందజేస్తాం.ఇదే నీళ్ళు, ఈదే కరెంట్ గత 20 ఏళ్ల కింద వుంటే మన బతుకులు ఎలా వుండేవి.ప్రతి రైతు గుండెల మీద చేయి వేసుకొని బతుకుతున్నారు. ఈసారి గెలిపిస్తే ఇంజనీరింగ్ కళాశాల తెస్తా. 60 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం 9 ఏళ్లలో జరిగిందన్నారు. రైతు బందవుడు కేసీఆర్ సీఎంగా వున్నందున తెలంగాణలో రైతులు సంతోషంగా వున్నారని తెలిపారు కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు .

# ప్రజా సమస్యలపై ఎన్నికల ప్రణాళిక విడుదల చేయాలి



**నవతెలంగాణ - వనపర్తి**

ప్రతినియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలపై ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలను విడుదల చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు- కార్మికుల మెనిపే స్టో "అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎం. రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ "తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నా యన్నారు .అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలు విడుదల చేస్తున్నాయన్నారు. రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో 9 కేంద్ర, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ లు, తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు ఇప్పటికే కార్మికుల ఎన్నికల మేనిఫెస్టో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు . వనపర్తి జిల్లాలో పూర్తి నియోజక వర్గం వనపర్తి నియోజకవర్గం ఉన్నదని, కొన్ని మండలాలతో కలిపి కొల్లాపూర్, మక్తల్ ,దేవరకద్ర నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. ఈ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులు అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ నియోజకవర్గ ప్రజా సమస్యలు పైన ఎన్నికల ప్రణాళికలు విడుదల చేయాలన్నారు. అందులో కార్మికులు ఉద్యోగుల సమస్యలపై ప్రణాళికలు విడుదల చేయాలని, ఆ సమస్యలను పరిష్కరించేందుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో డీసీఎల్ ఉన్నారు. కాబట్టి డీసీఎల్ అధికారులను నియమించి జిల్లా కార్మిక శాఖ కార్యాలయాలను అన్ని రకాల పనులు చేసేందుకు సిద్ధం కావాలని కోరారు. వనపర్తి జిల్లాలో ఈఎస్ఐ దావఖాన ఏర్పాటు చేయాలన్నారు. స్కీం వర్కర్లైన అంగన్వాడీ ,ఆశ ,మధ్యాహ్నం భోజనం, ఐకెపి వివో తదితర స్కీం వర్కర్లు మన రాష్ట్రంలో మూడున్నర లక్షలు ,దేశంలో కోటి మంది ఉన్నారు. వీరికి కనీస వేతనం, పిఎఫ్ ,ఈఎస్ఐ, పెన్షన్, గ్రా డ్యూటీ చెల్లించాలని, సామాజిక భద్రతా పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పోస్టల్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు శివకుమార్, సీఐటీయూ జిల్లా సహయ కార్యదర్శులు జి. మదన్, గోపాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు డి కురుమయ్య, నందిమల్ల రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు రాబర్ట్, డివైఎఫ్ఐ నాయకులు శివ వర్మ, మహేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# చేరికలతో కల్వకుర్తిలో బీఆర్ఎస్ ఖాళీ

- 6 గ్యారంటీ పథకాలపై ప్రజలలో మంచి స్పందన
- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

అధికార పార్టీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వైఖరి నచ్చక నియోజకవర్గానికి చెందిన సర్పంచ్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని కాంగ్రెస్ అభ్యర్థి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ టికెట్ నాకు ఇచ్చిన నాటి నుంచి నియోజకవర్గంలో ఇప్పటికే అనేకమంది సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరారన్నారు. మాడుగుల మండలంలో ఇప్పటికే దాదాపు 80శాతం సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరారని, మాడుగుల మండల కేంద్రంలో ఇటీవల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలానికి చెందిన దాదాపు 10వేల మంది సమావేశంలో పాల్గొన్నారని గతంలో ఇప్పటి వరకు ఎవరికీ ఈస్థాయిలో ప్రజలు హాజరు కాలేదన్నారు. కల్వకుర్తి మండలంలోని కురుమిద్ద, వెంకటాపూర్, ఎల్లికట్ట గ్రామాల సర్పంచులతో పాటు మాజీ సర్పంచులు పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. రెండు మూడు రోజుల్లో వెల్దండ మండలానికి చెందిన సర్పంచ్‌లు ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరనున్నారని ఆయన చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎంతో నిర్లక్ష్యం చేశారని ఆయన మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజల సమస్యలు ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు పగుళ్లతో రోడ్డు కుంగిపోవడం చూస్తుంటే పనులు ఎంత నాణ్యతగా జరిగాయో చెప్పకనే తెలుస్తుందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసే నాయకులను ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పదవులను అడ్డం పెట్టుకొని పైరవీ చేసే నాయకులను ఎన్నుకుంటే నియోజకవర్గం మరింత వెనుకబాటుకు గురవుతుందన్నారు. ఈ విషయంలో అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు ఆలోచించి ఓటు వేయాలన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

నవతెలంగాణ-కందనూలు

వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది జనార్ధన్, సురేష్, లక్ష్మీనారాయణ, రాములు, దశరథ్, లక్ష్మీ పాల్గొన్నారు.

**కొల్లాపూర్ :** మండలం సింగోటం గ్రామంలో వాల్మీకి ఉత్సవాల్లో సింగోటం రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకులు రామన్నకి గ్రామంలో వాల్మీకి గుడి లేనందున నూతన గ్రామ వాల్మీకి గుడి నిర్మాణానికి సహకరించాలని కోరగా సానుకూలంగా స్పందించిన సింగోటం రామన్న లక్ష రూపాయలు నూతన వాల్మీకి గుడి నిర్మాణానికి ఇవ్వనున్నట్లుగా హామీ ఇచ్చారు. అలాగే ఎల్లూరు గ్రామం వాల్మీకి బోయ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు గ్రామంలోని వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో డాక్టర్ పగిడాల శ్రీనివాస్, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ యువ నాయకుడు గుండ్రాతి శిల్ప కిరణ్ తేజ గౌడ్ పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలతో అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో సింగోటం రామన్న వ్యక్తిగత కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, గౌడ్ నాగరాజ్, సాయి, సందీప్ యాదవ్, మూర్తి, సందీప్ లాల్, మహమ్మద్, సందీప్ శాంసంగ్, సత్యం, శామ్యూల్, వాల్మీకి సంఘం సభ్యులు, పొట్టేనేని గోపాలకృష్ణ నాయుడు పాల్గొన్నారు.



**తిమ్మాజిపేట :** మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో సర్పంచ్ జిల్లి తిరుపతమ్మ ఆధ్వర్యంలో శనివారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర వాల్మీకి చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బోయిన సుందరయ్య, మంగనూర్ కురుమయ్య, కేశంపేట ఎల్లయ్య, నరసింహ, రామచంద్రయ్య, జంగయ్య, స్వామి, శ్రీను, తిరుపతయ్య, కృష్ణయ్య, చంద్రయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జైపాల్ యాదవ్ గెలుపుతో.. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్

నవతెలంగాణ-వెల్దండ



కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేసి జైపాల్ యాదవ్ గెలుపుతో రాష్ట్రంలో మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలు పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసమేనన్నారు. పేదల అవసరాలను గుర్తించి పేదల సంక్షేమం కోసం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్లు వెంకటేశ్వరరావు, గోరటి శ్రీను, ఎంపీటీసీలు గుత్తి వెంకటయ్య, రాములు, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, ఉప సర్పంచ్ నిరంజన్, టీఆర్ఎస్ నాయకులు జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, బల్లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, యువజన విభాగ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసమే అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్ తన అనుచరులతో కలిసి శనివారం కసిరెడ్డి నారాయణరెడ్డి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మరి కొంతమంది అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు త్వరలో పార్టీలో చేరుతారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**కొల్లాపూర్ రూరల్ :** కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామంలో మాజీ మంత్రి జూపల్లి ఆధ్వర్యంలో గతంలో బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన గ్రామ మాజీ ఎంపీటీసీ అంగడి లక్ష్మీ దేవమ్మ, విద్యా కమిటీ చైర్మన్ బోయ నరసింహ, చాపల వెంకటరమణ, మోత్కూరి రంగస్వామి, అంగడి బాలరాజు, అంగడి శివ, కూరం దాసు, అంగడి రామస్వామి, సోమదాసు, సోమస్వామి, పెద్దమారు బిచ్చన్న, పెద్దమారు శ్రీనుతో పాటు 35మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో సోమశిల గ్రామ సర్పంచ్, కొల్లాపూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాటం మౌలాలి, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల :** ఉప్పునుంతల మండలం కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి 40మంది రాజీనామా చేసి శుక్రవారం రాత్రి 10గంటలకు కాంగ్రెస్‌లో చేరారు. అమ్రాబాద్ జడ్పీటీసీ డాక్టర్ అనురాధ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారానికి అధికారుల కృషి

- సహకరించని మాదారం గ్రామ రైతులు

**కల్వకుర్తి :** మాదారం సబ్ స్టేషన్ పరిధిలో అధిక లోడ్ సమస్య పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్న ప్పటికీ స్థానిక గ్రామ రైతులు సహకరించడం లేదు. మాదారం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రేవల్లి, రాచాలపల్లి ఫీడర్లలో ప్రస్తుతం దాదాపు 150 లోడు వస్తుంది. దీంతో అధిక లోడు సమస్యతో రైతులు అనేక ఇబ్బందులు పడు తున్న నేపథ్యంలో ఈ విషయం గమనించిన విద్యుత్ శాఖ అధికారులు మాదారం సబ్ స్టేషన్‌లో నెలకొన్న పరిస్థితులను గమనించి లోడు డివైడ్ చేసేందుకు శుక్రవారం ప్రయత్నించారు. కల్వకుర్తి మండలంలోని వెంక టాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఓ ఫీడర్ నుంచి మాదారం రైతులకు విద్యుత్ సరఫరా చేసేందుకు అధికా రులు ప్రయత్నించగా మాదారం



గ్రామానికి చెందిన రైతులు అడ్డుకొని మా గ్రామం నుంచే మాకు విద్యుత్ సరఫరా చేయాలంటూ పట్టుపట్టి నిరసనకు దిగారు. దీంతో చేసేదేమీ లేక విద్యుత్ శాఖ అధికారులు చేతులెత్తేశారు. రైతులు సహకరిస్తే అధికలోడు సమస్య పరిష్కరిస్తామని విద్యుత్తు అధికారులు తెలిపారు. ఇప్పటికైనా రైతులు స్పందించి సమస్యను అర్థం చేసుకొని అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఏఐవైఎఫ్ 2వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**బిజినేపల్లి :** ఏఐవైఎఫ్ 2వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ మాజీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు భూపేష్, ఏఐవైఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు మారేడు శివశంకర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బిజినపల్లి ఏఐవైఎఫ్ మండలస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి నిరుద్యోగులు యువతీ యువకులు అందరూ జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐవై ఎఫ్ జిల్లా నాయకులు చిన్నపాగా శ్రీనివాసులు, రాజు, బాలపీరు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తేవాలి : జూపల్లి

**వెల్దండ :** కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్‌తో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో, మండలంలో కాంగ్రెస్ పరిస్థితిపై ఆరా తీశారు. నియోజకవర్గంలో వెల్దండ మండలం కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీ వచ్చేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తప్పనిసరిగా అధికారంలోకి మంత్రి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**బిజినేపల్లి :** మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన సంకి పెద్ద కురుమయ్య మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగరామన్ గౌడ, దారెడ్డి హనుమంతు రెడ్డి, మస్కూరి బంగారయ్య, జగ్గని రామకృష్ణ, జగ్గని సుధాకర్, నాగనూలు వెంకటయ్య, పట్వారి కురుమయ్య, టైలర్ పాషా, సాకలి భాష, గౌండ్ల సాకలి శ్రీను, ఎద్ల బాలరాజు, వంగ కృష్ణయ్య, పెద్దూరు తిరుపతయ్య, బి.వెంకటయ్య, ఎద్ల బాలయ్య, మస్కూర్ చంద్రయ్య, సునాయిలా ఆంజనేయులు, జగ్గ ని కోటయ్య, సంకి రాములు, వెంకటయ్య, గౌండ్ల మల్లేష్, పదమ సుధాకర్, పదమ లక్ష్మయ్య, నటల యాదయ్య, పద్మ పరశురాములు, శీను, అనుపటి నరసింహ, గౌండ్ల పరశురాములు, పరమేశ, కావలి శ్రీశైలం, మిద్దె సుల్తాన్, కావలి శ్రీను, మల్లేష్, కొమ్ము రాజు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**బల్మూరు :** మండలంలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన వంశి గౌడ్ శుక్రవారం మృతి చెందగా, విషయం తెలుసుకొని సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్, అమ్రాబాద్ మండలం జడ్పీటీసీ డాక్టర్ అనురాధ శనివారం పరామర్శించారు. 31 ఏళ్లలోనే వంశీగౌడ్ మృతి చెందడం కుటుంబానికి, తల్లిదండ్రులకు తీరని లోటని ఆమె విచారం వ్యక్తం చేశారు. మీ కుటుంబానికి జరిగిన తీవ్ర నష్టాన్ని ఎవరు పూడ్చలేనిదని అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ఆమె కోరారు. మృతునికి భార్య, ఒక కూతురు, తల్లిదండ్రులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ :** మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన తాండ్ర వెంకటయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన వెంకటయ్య కుటుంబాన్ని పోతేపల్లి గ్రామ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ పరామర్శించి ఓదార్చారు. అనంతరం వెంకటయ్య అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సర్పంచ్ వెంట తాండ్ర లక్ష్మయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, రమేష్ తదితరులున్నారు.

## కేతావత్ శివకు ఆర్థిక సహాయం

**పెద్దకొత్తపల్లి :** మండలంలోని మారేడు మాన్ దిన్నె గ్రామానికి చెందిన కేతావత్ జాప్లా కుమారుడు గత ఐదురోజుల క్రిందట బైక్‌పై నుండి కిందపడి కాలు ఫ్రాక్చర్ కావడంతో మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని గ్రామ యువకులు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు తెలపగా ఆయన స్పందించి చికిత్స నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట వార్డు మెంబర్ మహేష్ నాయక్, విద్య కమిటీ చైర్మన్ శ్రీను నాయక్, యాదవ్ సంఘం అధ్యక్షుడు శంకర్ యాదవ్, బొల్లె రమేష్, కొడవత్ శంకర్, కేతావత్ శంకర్ తదితరులు ఉన్నారు.

## 31న పాలమూరు ప్రజా భేరి సభ

**పెద్దకొత్తపల్లి :** 31న కొల్లాపూర్ పట్టణంలో జరిగే పాలమూరు ప్రజాభేరి సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు పాపిరెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఫరీద్ అహ్మద్, ఎన్ఎస్‌యుఐ తాలూకా అధ్యక్షు లు జంగయ్య ఆచారి, కొల్లాపూర్ తాలూకా మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాబపీర, చిన్న కార్పాముల గ్రామ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, గంట్రా వుపల్లి గ్రామ అధ్య క్షులు లక్షణమూర్తి, పెద్ద కార్పాముల గ్రామ అధ్య క్షులు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న తనిఖీలు

నవతెలంగాణ-వంగూరు

ఎలక్షన్ కోడ్ ఉన్న సందర్భంగా 50 వేలకు ఎక్కువ తీసుకువెళ్తే సీజ్ చేయడం ఖాయమని ఉత్తర్వులు ఉన్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కురుమూర్తి అన్నారు. శనివారం శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి అయిన దాబా దగ్గరలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.

**పదర :** మండల కేంద్రంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలను ఎస్సై తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. శనివారం ద్విచక్ర వాహనాలతో పాటు కారు, ఆర్టీసీ బస్సులు తదితర వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గా ఎస్.రాజు ఎన్నిక

నవ తెలంగాణబి ఆత్మకూరు



ఆత్మకూరు మండలం సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎన్నుకున్నట్లు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఎంజి గార్డెన్ లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఎస్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు .గత 25 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలలో తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా పాల్గొంటు ప్రజా సంఘాలతో బాధ్యతలు పనిచేస్తూ ఎల్లప్పుడూ ప్రజా ఉద్యమాలలో రాజు చురుకుగా పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జిఎస్ గోపి, జిల్లా నాయకులు ఎండి మహమ్మద్, ఆత్మకూర్ మండల నాయకులు భారతీయుడు ,బాలరాజు, కాజా పీర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో యువత చేరిక



నవతెలంగాణ వనపర్తి

పెద్దమందడి ముందరి తండాకు చెందిన 30మంది యువకులు ఎస్.టి.సెల్ నాయకులు గోపాల్ నాయక్ ఉపసర్పంచ్ రమేష్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్,చిన్యా నాయక్,యువత అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. మంత్రి నిరంజన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ బి.లక్ష్మయ్య, నందిమల్ల అశోక్, బీచుపల్లీ యాదవ్, నిరంజన్ పాల్గొన్నారు.

## మోడరన్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు

- రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రతి మండలంలో ఒక మోడరన్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వనపర్తి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు సూచించారు. శనివారం మధ్యాహ్నం ఐ.డి. ఓ.సి ప్రజావాణి హాల్లో సహాయ రిటర్నింగ్ అధికారులు, బి.ఎల్. ఓ సూపర్వైజర్లతో మోడరన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వనపర్తి నియోజకవర్గంలో 5 మహిళా మోడ్రన్ పోలింగ్ స్టేషన్ లు, ఒక దివ్యంగుల మోడ్రన్ పోలింగ్ స్టేషన్, ఒకటి యువత తో కూడిన మోడ్రన్ పోలింగ్ స్టేషన్ తో పాటు మండలానికి ఒకటి చొప్పున 7 మోడ్రన్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయవలసిందిగా సుచించిందన్నారు. అందువల్ల వనపర్తి నియోజకవర్గంలో సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా మోడ్రన్ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయ రిటర్నింగ్ అధికారులు, బి.ఎల్. ఓ సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు .

## నామినేషన్ల స్వీకరణ పరిశీలన పై పూర్తి అవగాహన

- వరపర్తి రిటర్న్ కి అధికారి ఎస్ తిరుపతి రావు

నవతెలంగాణ వనపర్తి

నామినేషన్ల స్వీకరణ, దరఖాస్తుల పరిశీలన పై పూర్తి అవగాహనతో ఉన్నట్లు వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు అన్నారు. శనివారం న్యూ ఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల కమిషన్ నుండి మాస్టర్ ట్రైనర్ లు ఆన్లైన్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ల స్వీకరణ, దరఖాస్తుల స్క్రూటినీ, పోలింగ్ రోజు, కౌంటింగ్ రికు తీసుకోవాల్సిన చర్యల పై శిక్షణ , సందేహాల నివృత్తి కార్యక్రమం నిర్వహించగా వనపర్తి జిల్లా నుండి ఎన్. ఐ.సి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు. అభ్యర్థులు నామినేషన్ ఆన్లైన్ ద్వారా లేదా ఆఫ్ లైన్ ద్వారా చేసుకుంటారని, వాటిని ఎలా తీసుకోవాలి, పరిశీలన ఎలా చేయాలి, ఎన్నికల నిబంధనల పై అవగాహన కల్పించడమే కాకుండా ఆర్. ఓ లు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల స్వీకరణ, అందుకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవడం జరిగిందన్నారు. సందేహాలకు తావు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సర్వ సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి జాకీర్ హుస్సేన్, సి సెక్షన్ పర్యవేక్షకులు రమేష్ రెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



నవ తెలంగాణ- వనపర్తి

మహర్షి వాల్మీకి జయంతిని జాతీయ సెలవు పండుగ దినంగా ప్రకటించాలని తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండల దేవన్న నాయుడు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి వాల్మీకి మహర్షి జయంతి ని తెలంగాణ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అధ్యక్షత వహించగా, ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడారు. భారతీయుల నిత్యపారాయణ గ్రంథం రచయిత వాల్మీకి పూర్వనామం రత్నాకరుడని, ఆయన అట్టడుగు బోయ కులానికి చెందినవాడన్నారు. దారి దోపిడీలు దొంగతనాలు హత్యలు చేసి కుటుంబ పోషణ జరుపుకునే వాడన్నారు. ఏమాత్రం దయ, ప్రేమ, కరుణ లేని జీవితం గడిపాడని చెప్పారు. ఈ సందర్భంగా మండ్ల దేవన్న నాయుడు, రాజారాం ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, బోయ రిజర్వేషన్ పోరాటం రాష్ట్ర నాయకులు కావలి బాలస్వామి నాయుడు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడుగంధం నాగరాజు, ముస్లిం మైనార్టీ సంఘం జిల్లా నాయకుడు బాలేమియా, కావలి బాలస్వామి నాయుడు, వాల్మీకి సంఘం నాయకుడు రఘు నాయుడు, ఎద్దుల రవి నాయుడు, రాజు వాల్మీకి సంఘం నాయకుడు, రవి యాదవ్ శాకాపూర్ సర్పంచ్, తదితర టిఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

**పెబ్బేరు :** వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను పెబ్బేరు మండలంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని తోమల పల్లి గ్రామంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మహర్షి వేడుకలను పార్టీలకతీతంగా నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేశారు పెబ్బేరు పురపాలక కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు.

**వనపర్తి :** భారతీయ సంస్కృతి, ఇతిహాసాన్ని, మానవ సంబంధాలు, కుటుంబ విలువల సారాంశాన్ని అపురూపమైన రామాయణ గ్రంథంగా సమాజానికి అందించిన'వాల్మీకి మహర్షి' భావితరాలకు ఆదర్శనీయం అని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి తెలిపారు. శనివారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ముందుగా పెబ్బేరు మండలంలోని శాకపూర్ గ్రామంలో వాల్మీకి విగ్రహానికి స్థానిక వాల్మీకి సంఘం సభ్యులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో



పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ చరిత్రలో సంస్కృత భాషలో పద్యాల రచన రామాయణంతోనే మొదలయ్యిందని.. ఆ ఘనత ఒక్క వాల్మీకి మహర్షికే దక్కుతుందన్నారు.సంస్కృతంలో పద్యాలు రాసిన తొలికవి కూడా.. ఆ మహానేయులేనని ఆయన గుర్తు చేశారు. వాల్మీకి మహర్షి బ్రహ్మ దయతో రామాయణాన్ని సృష్టించాడని భారతీయ విశ్వాసం. ఇది భారతదేశపు మొదటి గొప్ప ఇతిహాసమని ఆయన కొనియాడారు. వాల్మీకిగా మారిన తర్వాత రామాయణ మహా గ్రంధాన్ని రచించి సీతారాముల జీవిత చరిత్ర తెలియజేయడంతో పాటు మనిషి జీవన విధానాన్ని మనుషుల మధ్య అనుబంధాలను ఆ గ్రంథం ద్వారా అందరికీ తెలియజేశారని ఆయన తెలిపారు. అలాంటి వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకొని తమ జీవితంలో చెడు అలవాట్లను వదిలిపెట్టి మంచి పనులు చేస్తూ జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల గ్రామాల వాల్మీకి సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## 'కుట్రపూరిత రాజకీయాలకు గుణపాఠం చెప్పాలి '

నవ తెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కే. నాగరాజు గౌడ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమావేశం అమరచింత పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది, ఇట్టి మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 30 ఏళ్లుగా కృషి చేసిన వాకిటి శ్రీహరి గారికి కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి మక్తల్ నియోజకవర్గాన్ని గెలిపించుకుని రేవర్ రెడ్డి గారికి బహుమతిగా ఇస్తామని ఆయన ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం పై మరియు నియో జకవర్గ నాయకుల పై చార్జి షీట్ తయారు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. .కావున ప్రజలు ఈ కుట్ర పూరిత రాజకీయాలకు గుణపాఠం చెప్ప వలసిన ఎంతైనా ఉందని పేర్కొ న్నారు. తాను ఈ నియోజకవర్గంలో సంవ త్సరం నుండి తిరుగుతున్నట్లు మొత్తం మాగనూరు, కృష్ణ, ఊట్కూర్, ప్రాంతాలలో చాలా ప్రాంతాలకు రోడ్లు సక్రమంగా లేదని, అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు .అదేవిధంగా ఇక్కడ నాయకత్వం వహిస్తున్న నాయకులు నేను ఓట్లు వచ్చి అడుక్కున్నట్లనే మీకు పని ఉంటే నా దగ్గరకు వచ్చి అడుక్కుని తీసుకొని పోండి అనడం అహంకారానికి నిదర్శనమని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, జిల్లా నాయ కులు అయుబ్ ఖాన్, నియోజకవర్గ యువజన సంఘం నాయకులు తులసిరాజు, పాల్గొన్నారు.

## ప్రజల ముందుకు కాంగ్రెస్ గ్యారంటీ హామీలు

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల ఇంటింటా ప్రచార కార్యక్రమంలో శనివారం మండల కాంగ్రెస్ కమిటీ, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మద్దతుగా తిర్మలాపూర్‌లో గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రధాన హామీలను, ఆరు గ్యారెంటీ స్కీములకు సంబంధించిన విషయాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, ఎంపిపి అరుణ నర్సింహా రెడ్డి, జడ్పీటిసి ప్రతాప్ రెడ్డి, నర్సింహా రావు, కంసాంపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి నారాయణ, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రేణయ్య, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో జోష్

నవతెలంగాణ-ఉప్పునుంతల

కాంగ్రెస్ స్థానిక నాయకులు డాక్టర్ వంశీకృష్ణకు వస్తున్నా ప్రజారాధన చూసి ఓర్వలేక గువ్వల బాలరాజ్ కాంగ్రెస్ కార్యకర్తలపైన దాడులకు తెరలేపుతున్నాడని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు ప్రెస్‌మీట్ పెట్టి ప్రశాంతంగా ఉన్న మండలాలలో రాజకీయ ప్రచారం చేస్తున్నప్పటికి ఏలాంటి గొడవలు జరగకున్న అచ్చంపేట నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలలో ఓటమి భయ్యంతో మతిస్థిమితం కోల్పోయి ప్రశాంతంగా ఉన్న నల్లమల ప్రాంతంలో పలు గ్రామాలలో పార్టీల మధ్య చిచ్చు పెట్టి గొడవలకు దారితీసి అల్లర్లు సృష్టిస్తున్నారన్నారు. దసరా పండగ సందర్భంగా మండలంలోని పెనిమిళ్ల, పెద్దాపురు గ్రామాలలో బతుకమ్మ పండుగ కుల మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా జరుపుకునే పండుగలలో కూడా రాజకీ యం చేస్తూ గొడవలకు దారి తీస్తున్నారన్నారు. శుక్రవారం దేవదారికుంటలో ఎందుకు దిష్టిబొమ్మ దహనం చెయ్య వలసిన అవసరం ఎముందన్నారు. రైతుబంధు గురించి మా నాయకుడు రేవంత్‌రెడ్డి కూడా చెప్పాడు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, జడ్పీటిసి ప్రతాపరెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, విజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాందాసు, జైపాల్, రథంసింగ్, రామచంద్రం, యువజన విభాగం మండల ఇంచార్జి శేఖర్ గౌడ్, గుద్దటి బాలరాజు, నాగరాజు, అశోక్, కుర్మయ్య, రమేష్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మెల్యే సతీమణి స్వాతి రెడ్డి ప్రచారం

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

మునిసిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 15 లో బిఆరెస్ పార్టీ నుండి స్థానిక ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డులో ప్రజలు స్వాతి రెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్ళీ ఎమ్మెల్యే గా ఎస్.రాజేందర్ రెడ్డి ని గెలిపిస్తే వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కేసీఆర్ నేతృత్వంలో ఏ వర్గాన్ని విస్మరించకుండా సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతుల పంటలకు నీటిని విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్

**ఆత్మకూరు :** మండలంలోని రేచింతల గ్రామ రైతుల పంట పొలాలకు నీరు విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల తహసిల్దార్ రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా జూరాల ఎడమ కాలువ డి-6 ద్వారా రేచింతల గ్రామానికి నీరు రావడంలేదని దీనితో రైతుల వరి పంట పొలాలు ఎండిపోతున్నాయని చేతికొచ్చిన పంట ఎండుతుండడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని ప్రభుత్వాలు ఎస్సీ, డీఈ, ఎమ్మెల్యే వెంటనే స్పందించి రేచింతల గ్రామానికి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సమస్యపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు జిఎస్.గోపి, జిల్లా నాయకులు ఎండి.మహ మూద్, ఆత్మకూరు మండల కార్యదర్శి ఎస్.రాజు బాలరాజు, తూంపల్లి, వీరరాఘవపురం, రైతులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు పోరాడుతాం

- వాల్మీకి మండల అధ్యక్షులు గుజ్జుల శేఖర్



**నవతెలంగాణ-వంగూరు**

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి జనాభా ప్రకారం సీట్లను కేటాయించి ఆర్థికంగా రాజకీయంగా ఎదగనివాలని వాల్మీకి మండల అధ్యక్షులు గుజ్జుల శేఖరు అన్నారు. వాల్మీకి జయంతి సంద ర్భంగా ఉల్లంపల్లి, వెలుమలపల్లి, తుమ్మలపల్లి, కొండారెడ్డిపల్లి, మాచినోనిపల్లి గ్రామాల వాల్మీకి కుల బాంధవులు జిల్లా కన్వీనర్ రమేష్, మండల అధ్యక్షులు గుజ్జుల శేఖర్ ఆధ్వర్యంలో శనివారం 80 బైకులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ పూలే విగ్రహాలకు పూలమాల వేసి, వాల్మీకి కమిటీ హాల్ దగ్గర వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహిం చి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పోరాటాలు ఉద్యమాలు రాస్తారోకలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప వాల్మీకి బతుకులు మాత్రం మారటం లేదని, రాజకీయంగా ఆర్థికంగా అవకాశాలు కల్పించకుండా అణిచివేతకు గురవుతున్నమన్నారు. వాల్మీకి కుల బాంధవులకు బీసీ కార్పొరేషన్ లోన్లు, జనాభా ప్రకారం రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించి, ఆర్థికంగా విద్యాపరంగా ఎదగనివ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, సింగిల్ గాడు చైర్మన్ సురేందర్ రెడ్డి, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు హమీదు, రాజా, రంగారావు, ఎల్లాగౌడ్, జనార్దన్, వాల్మీకి సర్పంచులు బక్కయ్య, లింగయ్య, ఉప సర్పంచ్లు రామస్వామి, తిరుపతయ్య, వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు వెంకటస్వామి, మాజీ సర్పంచ్ పర్వతాలు, చంద్రమౌళి, అంజి, మాజీ అధ్యక్షులు పెంకుల పర్వతాలు, బర్ల కృష్ణయ్య, గాజుల రాము, సలేశ్వరం తిరుపతయ్య, కృష్ణ, నరసింహ, మదన్, విష్ణు, అమరేందర్, కాశీం పాల్గొన్నారు.

## గువ్వల బాలరాజుపై చిన్నారుల అభిమానం

**నవతెలంగాణ-అచ్చంపేట రూరల్**

అచ్చంపేటలో చిన్నారుల నుండి వృద్ధుల వరకు సైతం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అభిమానాన్ని చురగొంటున్నారు. అచ్చంపేటకు చెందిన అన్నదమ్ములు ఇద్దరు చిన్నారులు సోమేష్ చౌహన్ 5వ తరగతి, వరుణ్ చౌహన్ 3వ తరగతి చదువుతున్నారు. వీరు ఇద్దరు ప్యాకెట్ మనీ కోసం దాచుకున్న డబ్బులను ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు అందజేశారు. శనివారం అచ్చంపేటలో ఎమ్మెల్యే నివాస గృహంలో కలసి దాచుకున్న డబ్బులను రూ.3,220 చిన్నారులు అందజేశారు. అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడవసారి నామినేషన్ వేయనున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు డిపాజిట్ కోసం చిన్నారులు తమకోసం దాచుకున్న ప్యాకెట్ మనీ అందించి చిన్నారులకు సైతం గువ్వల బాలరాజు పై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. గువ్వల బాలరాజు అంటే చిన్నారుల నుండి వృద్ధుల వరకు వారి గుండెల్లో ఆత్మాభిమానాన్ని పెంచుకున్న నాయకుడిగా ప్రజలు చర్చించుకుంటున్నారు. చిన్నారులు తమ ప్యాకెట్ మనీని ఇచ్చి ఆదర్శంగా నిలిచారు.

# పాలస్తీనాపై దాడులను ఇజ్రాయిల్ ఆపాలి : సీఐటీయూ




**నవతెలంగాణ-వనపర్తి**

పాలసీనాపై దాడులను ఇజ్రాయిల్ వెంటనే ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. పాలసీనపై దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి హనుమాన్ టెక్డి హమాలి యూనియన్, బజార్ హమాలీ యూనియన్, తోపుడు బండ్ల కార్మిక సంఘం, మున్సిపల్ కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం ఐదు కేంద్రాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ, పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతూ చేపట్టిన నిరసన కార్యక్రమాలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పాలస్తీనాపై దాడులు ఆపాలని, అమెరికా అండతో అక్టోబర్ 7 నుండి ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధకాండ వల్ల 2వేల మంది చిన్నారులు, 6వేల మంది ప్రజలు మరణించారన్నారు. 18వేల మంది ప్రజలు క్షతగాత్రులు అయ్యారన్నారు. 10లక్షల మందిని శరణార్థులుగా మారారు. వేల సంఖ్యలో ఇండ్లు నేలమట్టం అయ్యాయన్నారు. చిన్నారులు, క్షతగాత్రులకు, వైద్యం




అందించే గాజా ఆస్పత్రిలో జనరేటర్లకు కావలసిన ఇంధనాన్ని కూడా సరఫరా కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. అమెరికా ఆయుధ సంపత్తితో ఇజ్రాయులకు మద్దతుగా నిలవడంతో ఇజ్రాయిల్ యుద్ధోన్మధ వైఖరి వల్ల ప్రజలు బిక్కు బిక్కు మని జీవితాలను కొనసాగిస్తున్నారన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండిద్దామన్నారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలని పిలుపునిద్దామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, జి.మదన్, జిల్లా నాయకులు నందిమల్ల రాములు, డి.కురుమయ్య, పరమేశ్వర ఆచారి, గట్టయ్య, నాగన్న, చంద్రయ్య, శివ, సురేందర్, హనుమాన్ హమాలీలు, బజారు హమాలీలు, తోపుడుబండ్ల కార్మికులు, మున్సిపల్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

**కందనూలు :** యుఎన్ఓ తీర్మానాన్ని అమలు చేస్తే పాలస్తీనా స్వరాజ్య హక్కును కాపాడాలని దీనికోసం అంతర్జాతీయ సమాజం అండగా ఉండాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య, కృష్ణయ్య, ధర్మయ్య, వెంకటస్వామి, దశరథం, బాలస్వామి, శ్రీనివాసులు, బాలయ్య, ఆంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

**జోగులాంబ గద్వాల :** పాలస్తీన మీద ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధ దమనకాండ ను ఆపాలని అక్కడ శాంతి నిలకోల్పాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.వెంకటస్వామి, వివి.నరసింహ అన్నారు. శనివారం దేశ



వ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పాలస్తీనకు సంఘీభావ ర్యాలీలో భాగంగా గద్వాల పాత బస్టాండు వైయస్సార్ చౌక్ నందు సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నర్సింలు, రఘు, రామకృష్ణ, పరశురాముడు, బాలరాజు, మొగిలి, అన్న వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

**అలంపూర్ :** ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య శాంతి చర్చలు జరపాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ అన్నారు. అందుకు ఐక్యరాజ్య సమితి చొరవ చూపాలని శనివారం అలంపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి కె.అయ్యప్ప, డ్రైవర్లు శ్రీనివాసులు, నజీర్, నాగరత్నం రెడ్డి, సుంకన్న, కె.శ్రీను, హరీఫ్, అక్బర్, రాజు, రవి, మద్దిలేటి, షబ్బీర్ అహ్మద్, పట్టణ ప్రజలు చిన్న పుల్లన్న, మాదన్న తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గాలకు ఓటర్ ఐడి కార్డులు

**నవతెలంగాణ-కందనూలు**

జిల్లాలోని ఓటర్లకు కొత్త ఓటరు కార్డులు అందించేందుకు ఆయా నియోజకవర్గాలకు చేరవేస్తున్న జిల్లా ఎన్నికల సిబ్బంది. శనివారం జిల్లా కేంద్రానికి వచ్చిన 54,241 ఓటర్ ఐడెంటి కార్డులను ఆయా నియోజకవర్గాలకు చేరవేస్తున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి తెలిపారు. ఇటీవల ఓటరు కార్డు కోసం, ఓటరు వివరాల సవరణ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఈ సదుపాయం వర్తించనుందన్నారు. జిల్లా పరిధిలోని 54,421 గుర్తింపు కార్డులు ఆయా నియోజకవర్గాలకు తరలించి నేరుగా పోస్ట్ ఆఫీస్‌ల ద్వారానే ఓటర్లకు పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కొత్తగా ఓటరు కార్డు పొందినవారితో పాటు పేరు, చిరునామా, నియోజకవర్గం మార్పు, ఆధార్ అనుసంధానం, ఫోన్ నంబరును జోడించడం, ఇతరత్రా సవరణలు చేసుకున్న వారికి కూడా ఉచితంగా గుర్తింపు కార్డులు అందిస్తున్నామన్నారు. కార్డుతో పాటు కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్కు, జిల్లా ఎన్నికల అధికారి అభినందన పత్రం, ఓటర్ ప్రతిజ్ఞ భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా



ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. తోపాటు ఓటర్ హెల్ప్ లైన్ యాప్, ఓటర్ పోర్టల్ వినియోగంపై అవగాహన పత్రాన్ని కూడా అందజేయనున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల సెక్షన్ సూపరిండెంట్ జాకీర్ అలీ, కలెక్టర్ పి ఎస్ ఖాజమైనుద్దీన్, ఎలక్షన్ డిటి రఘు, కరుణాకర్, తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన

**నవతెలంగాణ-జోగులాంబ గద్వాల**

జిల్లాలో నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరుపడమే తమ తొలి ప్రదాన్యం అని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు జరిగేందుకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ఉండేందుకు, ఎన్నికలను ఇన్సిడెంట్స్ ఫ్రీగా జరిపేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని, జిల్లా పోలీస్ ఫోర్స్‌కు అదనంగా 100 మంది తో కూడిన సీఏపీఎఫ్ కేంద్ర బలగాలు వచ్చారన్నారు. త్వరలో జిల్లాకు మరిన్ని కేంద్ర బలగాలు వస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు. కేంద్ర బలగాలకు ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలు పరుచుట, ఎన్నికల సమయంలో పాటించాల్సిన



నియమాలపై అధికారులతో సమావేశమై తగు సూచనలు చేశారన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు అయిన పుల్లూరు, నందిన్నె, బల్గెర, ర్యాలంపాడు, సుంకేసుల చెక్ పోస్టులలో ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్‌పోస్టు అయిన బీచూపల్లి చెక్‌పోస్టులలో రైల్వే స్టేషన్‌లు, బస్ స్టాండ్లలో లోకల్ పోలీసులతో పాటు కేంద్ర బలగాలతో వాహనాల తనిఖీలు చేపట్టామన్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలోను, రహస్య సమచారం వచ్చినప్పుడు కూడా విస్తృతంగా తనిఖీలు చేపట్టామన్నారు. ప్రజలు 50 వేళకు మించి నగదు రవాణా చేసే సమయంలో వాటికీ సంభందించిన రశీదులు తప్పని సరిగా వెంట ఉంచుకోవాలన్నారు. అలాగే గోల్డ్ వ్యాపారులు గోల్డ్ రవాణా సమయంలో సంబందిత రశీదులు, సేల్స్ బిల్స్ వెంటవుంచుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సప్ గ్రూప్‌లలో వ్యక్తిగతంగా, పార్టీల పరంగ ఎవరూ కూడ విద్వేషాలు రెచగొట్టే విదంగా పోస్టులు పెట్టరాదు అనీ, వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్‌లపై పోలీస్ సైబర్ సెల్ నిఘా ఉంచిందన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు ఏలాంటి ప్రలోబాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వియోగించుకునెందుకు, ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ కళా బృందం, షీ టీం బృందాల ద్వారా రోజు రెండు గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే గ్రామాలలో ఎన్నికల కోడ్ అమలు గురించీ, కోడ్ ను ఉల్లంఘిస్తే తీసుకునే చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. చట్టవిరుద్ధంగా సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే విదంగా పెట్టె పోస్టుల గురించి, గ్రామాల లో ప్రశాంత వాతావరణం ను చెడగొట్టే వారి పై తీసుకునే చర్యల పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## మక్తల్ మోడల్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**నవ తెలంగాణ-ఊట్కూర్**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం( పోలీసు ఫ్లాగ్ డే) కార్యక్రమాలలో బాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశం మేరకు మక్తల్ మాడల్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ స్టేషన్ లో పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వర్తించే విధులకు సంబంధించిన విషయాలను ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రైట్ గేర్ ఉపయోగాలు, వినియోగించే విధానం, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల, పోలీస్ స్టేషన్ల బ్లూ కొట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ గురించి అలాగే సైబర్ నేరాల గురించి వైర్లెస్ సెట్ ద్వారా పోలీసులు మాట్లాడే విధానాన్ని విద్యార్థులకు అధికారులు వివరించారు. కార్యక్రమంలో సిఐ రామ్ లాల్ ఎస్ఐ పర్వతాలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసుకుందాం : డీఈఓ

**ఊట్కూర్ :** తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వాయంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసుకుందాం అని జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఉట్కుర్ లోని సిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో కొనసా గుతున్న టిటియం(పేరెంట్ టీచర్స్ మీటింగ్)లో పాల్గొని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఈ సమావేశం ఆవశ్యకత గురించి వివరించారు. అలాగే పాఠ శాల పూర్వ ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పాఠశాలకు స్మార్ట్ టీవీ అందించడం అభినందించ తగ్గ విషయం ఉన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్యకాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సురేష్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీవిద్య పాఠశాల బృందం అనిత చంద్రకళ శశిరేఖ గోవర్ధన్ సి ఆర్ పి భీమన్న పాల్గొన్నారు.